APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

సంపుటి :9 సంచిక : 232 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 27-01-2023 శుక్రవారం పేజీలు :4 వెల : రూ.3/-







# ఏపీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**విజయవాడ:** గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ వేడుకల్లో సీఎం వైఎస్ జగన్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సాయంత్రం 4.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చే హైటీ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు.

వేడుకల్లో గవర్నర్ ప్రసంగిస్తూ ఏపీలో ప్రభుత్వ పథకాలు భేష్ అని ప్రశంసించారు. డీబీటీ ద్వారా నవరత్నాలు, అమ్మ ఒడి పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారని గవర్నర్ అన్నారు. "జగనన్న విద్యాకానుక ద్వారా పుస్తకాలు, దుస్తులు, స్కూల్ కిట్ అందిస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి సీబీఎస్ఈ సిలబస్ అందిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది." అని బిశ్వభూషణ్ అన్నారు.

"వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా రూ.2750 సాయం అందిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాం. కొత్తగా 17 వైద్య కళాశాలలు వస్తున్నాయి. త్వరలో సంచార పశువైద్య క్లినిక్‌లు అందుబాటులోకి వస్తాయి. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేస్తున్నాం. గర్భిణులు, బాలింతల ఆరోగ్య బాధ్యతలు తీసుకున్నాం" అని గవర్నర్ పేర్కొన్నారు.

"కుల,మత, ప్రాంతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేలు అందరూ ప్రతి ఇంటికీ వెళ్తున్నారు.. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది" అని బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.

# మీరు అదే ధోరణితో మాట్లాడితే నాలాంటి తీవ్రవాదిని చూడరు

## - నిప్పులు చెరిగిన పవన్

**మంగళగిరి:** ఏపీకి చెందిన నేతలు వేర్పాటువాద ధోరణితో మాట్లాడితే తనలాంటి తీవ్రవాదిని ఇంకోసారి చూడరని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక రాష్ట్రాలు కావాలంటూ ఇటీవల కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఈ సందర్భంగా పవన్ నిప్పులు చెరిగారు.

"రిపబ్లిక్ డే రోజున చెప్తున్నా.. ఏపీకి చెందిన నేతలు వేర్పాటువాద ధోరణితో మాట్లాడితే నాలాంటి తీవ్రవాదిని ఇంకోసారి చూడరు.



విసిగిపోయాం.. మీ బతుకులకేం తెలుసు? కాన్‌స్టిట్యూషన్ అసెంబ్లీ డిబేట్స్ చదివారా? అవినీతిలో మునిగిపోయిన.. పబ్లిక్ పాలసీ తెలియని మీరు రాష్ట్రాన్ని విడగొట్టేస్తారా? మేం చూస్తూ కూర్చొంటామా? వేం దేశ భక్తులం.. ఆంధ్రప్రదేశ్‌ను ఇంకోసారి విడగొడతామంటే తోలు తీసి కింద కూర్చోబెడతాం. తమాషాగా ఉందా?

ఎంతమంది సీఎంలు రాయలసీమ నుంచి వచ్చారు? ఆ ప్రాంతానికేం చేశారు?అక్కడ నుంచి వలసలు ఎందుకు ఆపలేకపోయారు? ఉత్తరాంధ్రరాష్ట్రం కావాలా? వైజాగ్‌స్టీల్‌ప్లాంట్ కోసం తెలంగాణకు చెందిన జగిత్యాలలో సాయిరెడ్డి చనిపోయా రు.. గుంటూరులో హబీబుల్లా మస్తాన్ మరణించారు. ఆ సంగతి మీకు తెలుసా? మీ స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా స్టేట్‌మెంట్లు ఇవ్వొద్దు. చాలు.. రాష్ట్రాన్ని, ప్రజల్ని విడగొట్టింది చాలు.. ఇక ఆపేయండి" అని పవన్ వ్యాఖ్యానించారు.













# ఘనంగా గణతంత్ర వేడుకలు.. ప్రత్యేక ఆకర్షణగా 'ఆత్మనిర్భర్' ఆయుధాలు

**దిల్లీ:** దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని నగరం దిల్లీలోని కర్తవ్యపథ్‌లో మొదటిసారి నిర్వహించిన ఆర్మీ కవాతులో త్రివిధ దళాలు ప్రపంచానికి తమ సత్తాను చాటిచెప్పాయి. ఈసారి గణతంత్ర దినోత్సవ కవాతుకు చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. 'ఆత్మనిర్భర్' కింద పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన యుద్ధ ట్యాంకులు ఆకర్షణగా నిలిచాయి. ఉదయం పదిన్నరకు విజయ్‌చౌక్ వద్ద కవాతు మొదలై ఎర్రకోట వరకు సాగుతోంది. దీనిలో దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సీసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాష్ట్రపతితో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సైనిక దళాల నుంచి రాష్ట్రపతి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఈజిప్ట్ నుంచి వచ్చిన 120 మంది సైనికుల ప్రత్యేక బృందం కూడా ఈ కవాతులో పాల్గొంది.

కర్తవ్యపథ్ పరేడ్‌లో భారత నౌకాదళం, వైమానిక దళం శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 861బ్రహ్మోస్ రెజిమెంట్ డిటాచ్‌మెంట్ ఈ కవాతులో పాల్గొంది. ఒంటెలతో కూడిన బీఎస్ఎఫ్ బృందం ఆకట్టుకుంది.

8711 ఫీల్డ్ బ్యాటరీ బృందం '21 గన్ సెల్యూట్' కోసం దేశీయంగా తయారు చేసిన 105 ఎంఎం ఇండియన్ ఫీల్డ్ గన్స్ వాడింది.

సాయుధ దళాల మెరుపులు..

- అర్జున్ ట్యాంకులు - కెప్టెన్ అమన్‌జీత్
- నాగ్ మిసైల్ వ్యవస్థలు - లెఫ్టినెంట్ సిద్ధార్థ్ త్యాగి
- బీఎంపీ-2 వాహనాలు- కెప్టెన్ అర్జున్ సిద్ధూ
- లద్దాఖ్ స్కౌట్ రెజిమెంట్‌కు చెందిన క్విక్ రియాక్షన్ పోరాట వాహనాలు- కెప్టెన్ నవీన్ దత్తేర్వాల్
- కె-9 వజ్ర-టి ట్యాంకులు - లెఫ్టినెంట్ ప్రఖర్ తివారీ
- బ్రహ్మోస్-816 రెజిమెంట్- లెఫ్టినెంట్ ప్రజ్వల్ కాల



- మెకనైజ్డ్ ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్ - కెప్టెన్ హర్ష్‌దీప్ సింగ్
- 64 అసాల్ట్ ఇంజినీర్ రెజిమెంట్‌కు చెందిన 10 మీటర్ల షార్ట్ స్పాన్ బ్రిడ్జ్ వాహనాలు- కెప్టెన్ శివశీష్ సోలంకి
- 2 ఏహెచ్‌క్యూ సిగ్నల్ రెజిమెంట్‌కు చెందిన 'మొబైల్ మైక్రోవేవ్ నోడ్ అండ్ మొబైల్ నెట్‌వర్క్ సెంటర్'
- మేజర్ మోహిద్ ఆసిఫ్ అహ్మద్
- అమృత్‌సర్ ఎయిర్ ఫీల్డ్‌కు చెందిన ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ - కెప్టెన్ సునీల్ దశరథ్
- నేవీ కవాతు బృందం - లెఫ్టినెంట్ కమాండర్ దిశా అమృత్
- వాయుసేన కవాతు బృందం - స్క్వాడ్రన్ లీడర్ సింధూ రెడ్డి
- వాయు సేన, భారత నేవీ, డీఆర్‌డీవో శకటాలను ప్రదర్శించారు.

# దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు.. అమర జవానులకు నివాళి



**దిల్లీ :** దేశం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తోన్న వేళ.. ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. 'దేశ ప్రజలకు గణంతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సారి ఈ వేడుకలు మరింత ప్రత్యేకం. ఎందుకంటే ఆజాదీ కా అమృత్ మహోత్సవం వేళ.. వీటిని నిర్వహిస్తున్నాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చే విధంగా కలిసికట్టుగా ముందుకు సాగుదాం' అని ప్రధాని ట్వీట్ చేశారు. అలాగే దిల్లీలోని యుద్ధ స్మారకం వద్ద ప్రధాని అమర జవాన్లకు నివాళి అర్పించారు.

**గూగుల్ స్పెషల్ డూడుల్..**

ప్రముఖ టెక్ సంస్థ గూగుల్ ఈ రోజున ప్రత్యేక డూడుల్‌ను సిద్ధం చేసింది. గూగుల్ స్పెల్లింగ్‌లోని స్త్ర,శీ,స్త్ర,శ్రీ,వని లోయర్ కేస్‌లో రాసి, ఇంకో స్థానంలో రాష్ట్రపతి భవనం డోమ్ ప్రతిబింబించేలా తీర్చిదిద్దింది. దీనిని గుజరాత్‌కు చెందిన గెస్ట్ ఆర్టిస్ట్ పార్థ్ కొథేకర్ తీర్చిదిద్దారు. ఈ ఆర్ట్ వర్క్‌లో రాష్ట్రపతి భవన్, ఇండియా గేట్ వంటి ప్రముఖ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి.



(గత సంచిక తరువాయి..)

# ఆర్‌ఎస్‌ఎస్ నయా ఫాసిజం భారతదేశానికి అతిపెద్ద ముప్పు!

## - పీజె జేమ్స్, ప్రధాన కార్యదర్శి సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్

సోషల్ ఇంజనీరింగ్‌ని ఆశ్రయించారు. ఈ సందర్భంలో, దాని స్వంత ప్రత్యేకతలతో, భారతదేశంలోని బిజెపి పాలన నేడు నయాఫాసిజం (కార్పొరేట్–కాషాయ ఫాసిజం) యొక్క విలక్షణ ఉదాహరణ. హద్దులేని నయా ఉదారవాద–కార్పొరేటీకరణలో ఆధారమై, భారత పాలన నేడు దూకుడు 'హిందూ జాతీయవాదం' లేదా హిందూత్వ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి అనుగుణంగా హిందూ మతతత్వ రాజ్యాన్ని లేదా హిందూరాష్ట్రాన్ని స్థాపించడంలో నిమగ్నమై ఉంది. ఫాసిస్ట్ వ్యతిరేక ఉద్యమాన్ని నిర్మించడం పై ఈ దృక్కోణంలో చూస్తే, ఫాసిస్ట్ వ్యతిరేక దాడి గత అనుభవాల నుండి పాఠాల ఆధారంగా కానీ 21వ శతాబ్దం యొక్క ఖచ్చితమైన మూల్యాంకనం ఆధారంగా కూడా ప్రారంభించబడాలి. దేశ ప్రత్యేకతలకు సంబంధించి ఆర్థిక మూలధనం యొక్క మార్పునకు గురైన ఈ శతాబ్ద చట్టాలు సహజంగానే, ఇప్పటికే గుర్తించినట్లుగా, నయాఫాసిజం అనేది నయా ఉదారవాదం కింద కార్పొరేట్–ఫైనాన్స్ క్యాపిటల్ యొక్క పాలన. అందువల్ల, పాలకవర్గం/బూర్జువా పార్టీలు ప్రాథమికంగా నయా ఉదారవాద ధోరణిని కలిగి ఉన్నప్పటికీ, అవన్నీ ఫాసిస్టు పార్టీలు కావు. ఈ పార్టీలలో మరియు చట్టబద్ధమైన పాలన, బూర్జువా–ప్రజాస్వామ్య హక్కులు, భావప్రకటన , పత్రికా స్వేచ్ఛ, స్వేచ్ఛా మరియు న్యాయమైన ఎన్నికల కోసం నిలబడే విభాగాలు ఉన్నాయి. అయితే, నయా ఉదారవాదంలో మూలాలు ఉన్న వారి వర్గ స్వభావం , ఎన్నికల రాజకీయాలతో పాటు కార్పోరేట్ మూలధనంతో సంబంధాలు ఉన్నందున, ఈ పార్టీలు మొత్తం సూక్ష్మ , స్థూల ప్రదేశాలను ఆక్రమించిన ఫాసిస్టులకు వ్యతిరేకంగా సామాజిక జీవితం లో,పోరాటంలో చొరవ తీసుకోలేక పోతున్నాయి. అందువల్ల, ఫాసిస్ట్ పునరాగమనం (బ్రెజిల్‌లో ఇటీవలి నయా ఫాసిస్ట్ తిరుగుబాటు ప్రయత్నానికి స్పష్టంగా కనిపిస్తున్నది) ముప్పు ఉన్నందున ఎన్నికల విజయం మాత్రమే సరిపోదు . ఫాసిస్ట్ సామ్రాజ్యాన్ని వారి ఇప్పటికే ఆక్రమించిన వ్యూహాత్మక స్థానాల నుండి తుడిచిపెట్టే వరకు ఉంటుంది. ఎందుకంటే, రాష్ట్రం (దేశం)లోని వివిధ అంగాలపై నియంత్రణతో పాటు, కాషాయ ఫాసిస్టులు తమ విశాలమైన మరియు అసమానమైన సంస్థాగత నిర్మాణం ద్వారా లంపెన్ మరియు పారామిలిటరీ గూండాల ద్వారా 'వీధి శక్తుల (స్ట్రీట్ ఫోర్సెస్ )'పై అద్భుతమైన నియంత్రణను కూడా ఏర్పరచుకున్నారు.

# బైక్ ర్యాలీ

**(వి న్యూస్ మచిలీపట్నం):** విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పరిషత్ కృష్ణాజిల్లా అధ్యక్షులు డా.బూరగడ్డ శ్రీనాథ్ పిలుపు మేరకు 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మచిలీపట్నం పరాసుపేట ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుండీ జరిగిన బైక్



ర్యాలీలో పాల్గొన్న పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, స్వయం సేవకులు, బిజెపి కార్యకర్తలు,హిందూ బంధువులు డా ఉడత్తు శ్రీనివాస రావు, కోట శ్రీకాంత్, కాంతా రావు మహంకాళి శ్రీరామ్ శర్మ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర గుంటూరు లో ఘనంగా 74 వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

**(వి న్యూస్ గుంటూరు) :** భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు వారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా 74 వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భముగా కిరణ్మయి దేవి రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లను ఎదురైనా ఢీ కొట్టడానికి దేశం యువత సిద్ధంగా ఉండాలని చెప్పారు. దేశం మున్ముందు మరింత ప్రగతి బాటలో



కొనసాగాలంటే యువత భాగస్వామ్యం ఎంతో అవసరం అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర వేడుకల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా యువత కోసం జరుగుతున్న పలు అవగాహన కార్యక్రమాలు గురించి తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర గుంటూరు తరుపున జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రాలు అందుకోనున్న వివిధ యువజన సంఘాల ప్రతినిధులు ను ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ మరియు పట్టణ ప్రాంతాల నుంచి యువజన సంఘాల , యువత పాల్గొన్నారు.

# కోనేరు సెంటర్‌లో జాతీయ జెండా ఎగురవేసిన మేయర్



**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం కోనేరు సెంటర్ నందు పట్టణ ప్రథమ పౌరులు మోకా వెంకటేశ్వరమ్మ జాతీయ జెండా ఎగురవేసి, వందన సమర్పణ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయము నందు , మున్సిపల్ కమిషనర్ జి. చంద్రయ్య , జాతీయ జెండా ఎగురవేసి, వందన సమర్పణ చేయడం జరిగినది. నగరపాలక సంస్థ నందు ఉత్తమ సేవలందించిన నగరపాలక సంస్థ ఉద్యోగులకు, వివిధ సచివాలయ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ , పట్టణ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమము నందు మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, అసిస్టెంట్ కమీషనర్ కె.అనూష , మున్సిపల్ ఇంజనీర్ పి. శ్రీకాంత్, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పండ్లు పంపిణి చేసిన జనసేవకులు




**(విన్యూస్ – మచిలీపట్నం ):** జనసైనకులు తరువున యువతియువకుల కోసం జనసేన తరపున చేయూత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జనసేన యువ సైనికుడు అడపా యశ్వంత్ పేర్కొన్నారు. ఒక సమస్య వచ్చిన మీకు మేము ఉన్నాం అని అంటూ ముందుకు వస్తామని పేర్కొన్నారు. గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా పేదలకు పండ్లు పంపిణి చేశారు.ల

# ఉత్తమ గ్రంథ పాలకురాలుగా కోన



**(విన్యూస్ – మచిలీపట్నం ) :** 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ఉత్తమ గ్రంథ పాలకురాలుగా కోన వెంకటేశ్వరమ్మఅవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

# మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ చేపట్టిన పాత బట్టల సేకరణ కార్యక్రమానికి ప్రజల్లో అనూహ్య స్పందన

**(విన్యూస్ – మచిలీపట్నం ):** మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు బెల్ యూనియన్ ఆఫీసు వద్ద మనం చేపట్టిన పాత బట్టలు సేకరణ కార్యక్రమానికి బందరు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. బందరు పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 60 మంది తమ తమ ఇళ్లల్లో ఉన్న పాత బట్టలు తీసుకువచ్చి ఫౌండేషన్ సభ్యులు కు అందజేశారు. ఈ సందర్భంగా



మన ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి వాళ్ళకి అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా ఈరోజు సేకరించిన బట్టలను శుభ్రపరచి వేటికి వాటిని వేరు చేసి త్వరలోనే పేద వారికి మరియు రోడ్డు పక్కన నివసించే సంచార జాతుల వారికి అందిస్తామని తెలియపచడం జరిగింది. ఈ సందర్భంగా మనం చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు.

# శ్రీ అభయ కాళిక ఆలయ నిర్మాణము విగ్రహ ప్రతిష్ట.....

**(విన్యూస్ – మచిలీపట్నం):** మచిలీపట్నం ఈడేపల్లి బైపాస్ రోడ్డు దగ్గరలో శ్రీ అభయ కాలిక నూతల ఆలయాన్ని నిర్మించి దానిలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతున్నది. గత మూడు రోజులుగా జరిగిన అనేక కార్యక్రమాలలో భాగంగా చివరిరోజు ఈరోజు అమ్మవారి విగ్రహాన్ని వేదమంత్రాలు నడుమ



రుత్వికలు ప్రతిష్టింపజేశారు. ఈ కార్యక్రమాన్ని శివశ్రీ అయిలూరి జై కిషోర్ శర్మ , మరియు శిష్య బృందం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలకి వేలాదిమంది భక్తులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గొప్ప అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# స్వతంత్ర జనతా పార్టీ ఆవిర్భావం

**(వి న్యూస్ విజయవాడ) :** బడుగు బలహీన వర్గాల కోసం సమ సమాజాన్ని ఏర్పాటు చేయగలమని నిరూపించే పార్టీ స్వతంత్ర జనతా పార్టీ అని ఆ పార్టీ అధ్యక్షులు బర్రే ఆనందకుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకుని గురువారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ వద్ద మీడియా ప్రతినిధుల సమక్షంలో స్వతంత్ర జనతా పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి బర్రే ఆనంద్ కుమార్ " స్వతంత్ర జనతా పార్టీ " ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బర్రే ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడిదారి రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా అణగారిన వర్గాల నుంచి ఒక నూతన రాజకీయ పార్టీ రావలసిన ఆవశ్యకత ప్రస్తుతం చాలా ఎక్కువగా వుందన్నారు. అయితే ఆ నూతన రాజకీయ పార్టీ కూడా మళ్లీ బూర్జువా రాజకీయ పార్టీల చేయి పట్టుకొని నడిచేదిగా కాకుండా , సామాన్య ప్రజల ఆశలను నెరవేర్చేదిగా,




వారి భవిష్యత్తును మార్చేదిగా ఉండాలని అన్నారు. తరతరాల పాలకవర్గాల బానిసత్వం నుంచి ప్రజలను స్వతంత్రులను చేసేదిగా ఉండాలని పరమ పూజ్యులు బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్, మహాత్మ జోతిబాపూలే, అయ్యంకాళి, పెరియార్, నారాయణ గురు, సాహు మహారాజ్ , గాడ్గే బాబా , కాన్షీరాం లాంటి మహనీయుల ఆశయ సిద్ధాంతాలను భుజాన వేసుకొని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకై ఏర్పడిన పార్టీయే " స్వతంత్ర జనతా పార్టీ " అని వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశం గౌరవింపబడడానికి మూల కారణమైన మహోన్నత భారత రాజ్యాంగం అమలు కాబడిన రోజైన జనవరి 26 వ తేదీన స్వతంత్ర జనతా పార్టీని ప్రకటించుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు.ఏప్రిల్ నెల నాటికి " స్వతంత్ర జనతా పార్టీ " రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి , వేలాది మంది జనంతో రాజమండ్రిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి , అణగారిన వర్గాల ప్రజల ఐక్యతను , స్వతంత్ర జనతా పార్టీ సత్తాను చూపించబోతున్నామన్నారు.

# కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్‌ఆఫీస్ ప్రారంభోత్సవం



**(వి న్యూస్ పొన్నూరు):** 4వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ నూతన ఆఫీస్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న జాతీయ జెండా వందనం అనంతరం మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఏర్పాటుచేసిన మెగా రక్త శిబిరం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాట్రగడ్డ విజయ్ మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ కార్యదర్శి గుడివాడ పవన్ హాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నూరు బాషా అల్లాబక్షు దివ్యాంగుల నాయకులు మురుగుల సాంబశివరావు రాంబాబు నాయక్ చెన్నుపల్లి శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తనంలో దేశ భక్తిని చాటుకున్న బాలుడు



**(వి న్యూస్ కడప):** 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప నగరం, 48 డివిజన్, కృపా కాలనీ లో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ క్రీస్తు మందిరం దగ్గర 15 నెలల ఓ చిన్నారి బాబు ఏ.అగస్టిన్ జాతీయ జండా కు సెల్యూట్ చేస్తు తన చిన్న వయస్సు లోనే తన దేశ భక్తిని చాటుకున్నాడు.

# రవాణాశాఖ ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన మంత్రి పినిపే విశ్వరూప్

## ఉద్యోగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం .. మంత్రి విశ్వరూప్



**(వి న్యూస్ అమలాపురం):** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు సంబంధించి అనేక పదోన్నతులు కల్పించడం జరిగిందని, రవాణాశాఖ అభివృద్ధితో పాటు ఉద్యోగుల శ్రేయస్సు కూడా తమకు ముఖ్యమని రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్థానిక సార్ అర్ధన్ కాటన్ గెస్ట్ హౌస్ నందు గురువారం రవాణాశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐ . రఘుబాబు ఆధ్వర్యంలో సంఘ నాయకులు మంత్రి పినిపే విశ్వరూప్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం రూపొందించిన నూతన సంవత్సర 2023 డైరీని మంత్రి విశ్వరూప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ను 1950 జనవరి 26న నుండి అమలు చేయడం జరిగిందని, అప్పటినుండి భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. గణతంత్ర దేశ మంటే ప్రజలే ప్రభుత్వమని, ప్రభుత్వమే ప్రజలని ఆయన అన్నారు. ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంలో ఒక భాగం అన్నారు. నిబద్ధతతో కూడిన సేవలను ప్రజలకు అందించి రవాణాశాఖ ప్రతిష్ట పెరిగే విధంగా మరింత పేరు తేవాలని అధికారులను , ఉద్యోగులను, సంఘ నాయకులని ఆయన కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐ రఘుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు, ఆదాయ వనరులు పరంగా రవాణాశాఖకు మంచి ఆదాయాన్ని తెచ్చే విధంగా పనిచేస్తామని అన్నారు. ఉద్యోగులు సంబంధించిన పలు విషయాలను ఆయనతో మాట్లాడి వివరించారు సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడుతా నన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఆర్టీఓ అశోక్ ప్రతాప్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరి, సహాధ్యక్షుడు డి శ్రీనివాస్ కోశాధికారి ఎం ఆనంద్ కుమార్, డైరీ కమిటీ చైర్మన్ భరత్ కుమార్, సంఘం జోనల్ అధ్యక్షులు యం రాజుబాబు, ఎ వి కృష్ణమోహన్, కార్యదర్శి కే వి వి నాగమురళి, బి దుర్గాప్రసాద్, బి చంద్రశేఖర్, బి అనిత తదితరులు ఉన్నారు.

# అందరూ దేశాభివృద్ధికి పాటుపడాలి

## - 48 డివిజన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**(వి న్యూస్ కడప):** కడప నగరం 48 డివిజన్, రామరాజుపల్లి సచివాలయం ఆధ్వర్యంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను అడ్మిన్ యం. హైమవతి ఆవిష్కరించి, జండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు మస్తాన్, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్, శారద, నిర్మల , వాలంటీర్ పి.రవితేజ ఇతర సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అడ్మిన్ హైమవతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం జనవరి 26,1950 సం,, నుండి అమలులోకి వచ్చిందని, ఆ రోజున భారత ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వంము, లౌకికత్వము, న్యాయాన్ని, మత స్వేచ్ఛను పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. వీటన్నిటికీ గుర్తుగా రాజ్యాంగము అమలులోకి వచ్చిన రోజు మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రతి పౌరుడు హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా, దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడి, దేశ ప్రజలంతా ఐక్యతతో జీవిస్తూ ఇంకా ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపుకున్నారు.

# ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించండి

## - ప్రభుత్వ సలహాదారు సజ్జలకు దేవరపల్లి సురేష్ వినతి



**(వి న్యూస్ తాడేపల్లి):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల్లో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల. సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కోరారు. తాడేపల్లి లో నజ్జల కార్యాలయంలో ఆయన్ని కలిసి పలు అంశాలపై నజ్జల రామకృష్ణారెడ్డి తో చర్చించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల్లో ప్రమోషన్లు ఇంక్రిమెంట్లు తోపాటు అనేక అనేక పెండింగ్ సమస్యలు ఉన్నాయని సజ్జల దృష్టికి తీసుకువచ్చారు.ఆయా సమస్య ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్లడానికి రాష్ట్రవ్యాప్తంగా ఇంతవరకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాలకు గుర్తింపుతో పాటు జాయింట్ కౌన్సిల్ లో సభ్యత్వం ఉండేలా రోసా నిబంధనలను సవరించాలని సజ్జలను కోరారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులస్తులకు బయోమెట్రిక్ హాజరు నుంచి మినయించాలని కోరారు. పిఎఫ్ తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల అత్యవసర సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల నియామకం ద్వారా పలువురు ఎస్సీ ,ఎస్టీ నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయని అదేవిధంగా ఏఎన్ఎం పోస్టులను జిఎన్ఎమ్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేసి వారికి వృత్యంతర శిక్షణ ఇవ్వడం వల్ల పలువురు మహిళా ఉద్యోగులకు లబ్ధి చేకూరిందని అందుకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ఎస్సై ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న ఇన్ సర్వీస్ కానిస్టేబుల్ అభ్యర్థులలో ప్రాథమిక పరీక్ష ల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని కోరారు. సురేష్ బాబు వినతులపై సజ్జల రామకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిన్ అసోసియేషన్ క్యాలెండర్ ను సజ్జలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బూరా రాజశేఖర్, వేండేవల్లి నంబ్బారావు, మద్దాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు అయిన ప్రతి నిరుపేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు : సూర్య తేజ



**(వి న్యూస్ భీమవరం):** అర్హులు అయిన ప్రతి నిరుపేద కుటుంబాలకు మారుమూల పల్లెల సయితం సంక్షేమ ఫలాలు అందించమే మన ప్రథమ కర్తవ్యం అని సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ అన్నారు. గురువారం 74 వ భారతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు , దళారీ వ్యవస్థ రూపు మాపుటకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంచి ఫలితాలు సాధించాయని అయన అన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు – భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీ సర్వే చరిత్రమకం అని, దశలు వారీగా అన్ని గ్రామాలు పూర్తి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అయన అన్నారు. లీజు పూర్తి చేసుకున్న దర్భరేవు కంపెనీ భూములు 1602 మంది రైతులకు 1754 ఎకరాలు భూమిని ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు.గడిచిన రెండు నెలల్లో 1400 మంది రైతులకు పంపిణీ చెయ్యటం జరిగిందన్నారు. గోదావరి లంక భూములు సి క్లాస్ పట్టాలను బి క్లాస్ పట్టాలుగా మార్చి తదనంతరం డి ఫారం అసైన్మెంట్ పట్టాలు పంపిణీ ఇవ్వటానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు.నరసాపురం డివిజన్ పెనుగొండ ,యలమంచిలి ఆచంట మండలాలు 836 ఎకరాల లంక భూములను సాగుదారులకే పట్టలు ఇవ్వడానికి నిశ్చయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షణ బాధ్యత దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాల్లో కంచి వేయడం జరిగిందని వాటిని తొలగించడం జరిగిందిని , సుమారుగా 300 ఎకరాలు ప్రభుత్వ భూమి పరిరక్షించడం జరిగిందని ఆయన తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. వయో వృద్ధులను చూడవలసిన బాధ్యత తనయులపై ఉందని ఇటువంటి కేసులను ఉభయులను పిలిపించి మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చి వయోవృద్ధులకు పోషణ సంరక్షణ భరోసా కల్పించి న్యాయం చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అయన అన్నారు.ప్రభుత్వ పథకాలు సక్రమంగా పేదల ప్రతి గడపకు చేరినప్పుడు,ప్రజలకి మంచి సేవలు అందించి నప్పుడే అయా శాఖలకు ప్రజలలో ఆదరణ ,మంచి పేరు వస్తుందని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ తమ వంతు కృషిగా పనిచేయాలన్నారు. జిల్లాలలో ఏకైక తీర ప్రాంతం అయిన నరసాపురం నియోజకవర్గం, డివిజన్ లో చిన్న, చిన్న సమస్యలను అధిగమించుకుంటూ ముందుకు సాగుతున్నామని అయన అన్నారు. ఎన్నో కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో కొన్నింటిని పూర్తి చేసుకుని ప్రారంభోత్సవాలు చేసుకోవడం ,మరి కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.అధికారులు , సిబ్బంది పట్టుదలతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు సాధించడం జరిగిందని,ఇదే స్ఫూర్తితో పని చేసి ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ తెలిపారు. తొలుత జిల్లా సబ్ కలెక్టరు కార్యాలయం ప్రాంగణంలోని గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి సబ్ కలెక్టరు ఘన నివాళులర్పించారు. డివిజన్ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను సబ్ కలెక్టరు ఎం సూర్య తేజ తెలియజేశారు. డివిజన్ లో అధికారులు , సిబ్బంది , వివిధ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి సబ్ కలెక్టరు ఎం సూర్య తేజ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో వైభవంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**(వి న్యూస్ చేబ్రోలు):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల్లో గురువారం భారత 74వ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థులు 100 అడుగుల జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్ ఎంతగానో ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంగళగిరిలోని కమీషనర్ అప్పీల్స్ ఐఏఎస్ ఆఫీసర్ డాక్టర్ పీ.లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో ముందుకురావాలన్నారు. మహనీయుల త్యాగాల వల్లనే దేశ స్వాతంత్ర్యం సాధ్యమైందని, యువత దేశ నాయకులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు. విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనచైతన్య వేదిక ప్రెసిడెంట్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొన్నప్పుడే తమ దేశానికి వారు అసలైన సేవలు అందించనట్లవుతారని యువతను ఉద్దేశించి చెప్పారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థులు యంగ్ ఇండియాను నిర్మించాలని కోరారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తే సరికొత్త ఆవిష్కరణలను సృష్టించవచ్చునన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి మీరేం చేయగలరో ఆలోచించండని, మనం అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందినట్లే అని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెల్ల శ్రీకూర్మనాథ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ వద్ద గణతంత్ర దినోత్సవం




**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం బార్ అసోసియేషన్ వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ సందర్భంగా అసోసియేషన్ హాల్ వద్ద జెండా ఆవిష్కరణ చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకుని ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఉన్న స్వేచ్ఛ స్వాతంత్రాలను గుర్తు చేసుకుని రాజ్యాంగ నిర్మాతను మరియు నాటి డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యుల యొక్క గొప్పతనాన్ని మరొకసారి గుర్తు చేసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో భారోసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పాల ప్రసాద్ లా ఆఫీసర్స్ వరదరాజులు ఫణి శేఖర్ వెంకన్న బాబు అంకరాజు సీనియర్ న్యాయవాదులు ఎండి రఫీ వెంకటేశ్వరరావు రావి వెంకటరావు నగదరనాథ్ మహిళా న్యాయవాదులు లలిత కుమారి ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# హిందూలో కాలేజీ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.....




**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం హిందూ కాలేజీ గ్రౌండ్స్ నందు గురువారం 74 వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదట హిందూ కాలేజీ అనుబంధ కళాశాలల అధ్యక్షులు మాజీ ఎంపీ కొణకళ్ళ నారాయణరావు జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ కళాశాల కరస్పాండెంట్ , సెక్రటరీ దైతా కృష్ణశాస్త్రి జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎన్ సి సి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన అధ్యక్షుల ఉపన్యాసం అనంతరం జరిగిన సంస్కృత కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బృందావనపురుపు కేశవ కృష్ణ,దింటకుర్తి ప్రసాదు, హిందూ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, లా కాలేజీ ప్రిన్సిపాల్ రాయల్, పీజీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సింగరాజు భారతి, ఎస్విహెచ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసు, హిందూ వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి, జవ్వారుపేట వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, హిందూ కాలేజీ ప్రిన్సిపాల్ కుటుంబరావు, శ్రీ పద్మావతి హిందూ మహిళ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తలశిల దామోదరం, అన్ని కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి 9848667347

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

ఆర్గానిక్ తేనె
సెల్: 7981850205





ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ప్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

అద్దెకు ఇవ్వబడును
జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్ట్ సౌకర్యం కలదు.
సంప్రదించండి: 7997883575 9347576464 9515237110

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822





వంట మనిషి కావలెను
మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

స్థలం అమ్మబడును.
డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి: 7997883575 9347576464

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సేవకులు కిరణ్ పాల్



**(వి న్యూస్ మచిలీపట్నం):** బెరాక మినిస్ట్రీస్ నిర్వాహకులు కిరణ్ పాల్ కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం నుంచి ప్రసంసాపత్రం లభించింది. పేదల పెన్నిధిగా అపన్నులకు అండగా నిలిచి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తింపుగా గుర్తించి సామాజిక సేవా విభాగంలో ఉత్తమ సేవకునిగా మిడిటోరియల్ ప్రశంసా పత్రం అందజేశారు 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ పి.రంజిత్ భాషా చేతుల మీదుగా సురేష్ ప్రసంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ పాల్ అందిస్తున్న సేవలను పలు స్వచ్ఛంద సంస్థలు, పలువురు ప్రముఖులు అభినందించారు.

# అవనిగడ్డ మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**(వి న్యూస్ అవనిగడ్డ) :** అవనిగడ్డ మండల పరిధి లోని లంకమ్మ మాన్యంలో జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు అధ్యక్షతన కాలనీ ప్రజలు , జనసైనికుల సమక్షంలో జెండా వందనం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జిల్లా పార్టీ కార్యదర్శి గాజుల శంకరరావు , బచ్చు వెంకట నాథ్, వార్డు మెంబర్ మునిపల్లి శ్రీలక్ష్మి, కమ్మిలి సాయి భార్గవ, ఆశ్వారావు పాలెం ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, బీజేపీ నాయకులు తుంగల వెంకట గిరి, నారేపాలెం శంకరరావు, జనసైనికులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకై.. గళం విప్పుతున్న దినపత్రిక " వి న్యూస్": సర్పంచ్ తలారి ధనలక్ష్మి..



**(వి న్యూస్, మండవల్లి) :** స్థానిక మండల పరిధిలోని చావలిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు, గురువారం సర్పంచ్ తలారి ధనలక్ష్మి చేతుల మీదుగా, "వి న్యూస్ 2023 క్యాలెండర్" "ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్తా ప్రపంచంలో తనదైన ముద్ర వేసుకున్న పత్రిక" వి న్యూస్" అని కొనియాడడం జరిగింది. మరియు సామాజిక సమతుల్యతకు వార్తా పత్రికల పాత్ర అతి ముఖ్యమైనదని , వాటిలో'' వి న్యూస్'' దినపత్రిక తనదైన శైలిలో సృజనాత్మకతతో ప్రజల గొంతుకై.. గళం విప్పుతున్న దినపత్రికగా ఉద్ఘాటించారు. రానున్న రోజుల్లో సామాజిక రుగ్మతలను కూకటి వేళ్లతో పెకిలించేలా మరింత పదునైన వార్తా కథనాలతో, వి న్యూస్ దినపత్రిక ముందుకెళ్లాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు తలారి వెంకటస్వామి, అన్ని బాబు మరియు పంచాయతీ కార్యదర్శి ఎం. కొండలు , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు స్థానిక వి న్యూస్ దినపత్రిక ప్రతినిధి ఎన్. వి. ఆర్ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య కార్యనిర్వహణాధికారి జి. శ్రీనివాసరావు జాతీయ జండా ఎగురవేశారు. కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాము తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయం సిబ్బంది తో కలిసి జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామాజిక సమతుల్యతకై "వి న్యూస్" దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయం : సర్పంచ్ శీలం రామకృష్ణ




**(వి న్యూస్, ముదినేపల్లి) :** స్థానిక మండల పరిధిలోని అల్లూరు గ్రామ సచివాలయం నందు, గురువారం" వి న్యూస్ 20 23 క్యాలెండర్" ఆవిష్కరణ స్థానిక సర్పంచ్ శీలం రామకృష్ణ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సమతుల్యతకై 'వి న్యూస్' దినవత్రిక చేన్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన వి న్యూస్ దినపత్రిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సరళమైన భాషలో, తనదైన శైలిలో ప్రత్యేక కథనాలను అందించడంలో 'వి న్యూస్' ముందు వరుసలో ఉండటం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేయడం జరిగింది. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా శ్రేయస్సు కథనాలతో, వి న్యూస్ దినపత్రిక ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు, ఆయన తెలియజేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, పంచాయతీ కార్యదర్శి పి. ఎన్. వి.లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు మరియు స్థానిక వి న్యూస్ దినపత్రిక ప్రతినిధి ఎన్.వి. రాంబాబు (ఎన్. వి. ఆర్) తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాభవన్లో రెపరిపలాడిన భారతదేశ జాతీయ జెండా ?

## - అట్టహాసంగా ప్రారంభించిన కాంగ్రెస్ పాదయాత్ర



**(వి న్యూస్ నెల్లూరు):** ఏ ఐ సి సి , ఏ పి సి సి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లేళ్లపల్లి.సురేష్ బాబు ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా భవన్లో రిపబ్లిక్ డే శుభసందర్భంగా హాథ్ సే హాథ్ జోడో అభియాన్ ( చేయి చేయి కలుపుదాం ? రాహుల్ గాంధీ ని బలపరుద్దాం) అనే నినాదంతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి.లేళ్లపల్లి సురేష్ బాబు మాట్లాడుతూ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 15 ఆగస్టు 1947 సంవత్సరంలో జాతీపిత మహాత్మాగాంధీ నేతృత్వంలో నిరాయుధ శాంతియుతంగా జరిగిన స్వాతంత్ర్యయుద్ధంలో బ్రిటీష్ పాలకుల బానిసత్వం నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ పూర్తి స్థాయిలో స్వేచ్ఛను అనుభవించడానికి వీలులేకుండా బ్రిటీష్ పాలకుల నేతృత్వంలోనే కొనసాగుతున్న రోజుల్లో 26 జనవరి 1950 సంవత్సరంలో మహనీయులు భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తరువాత భారతీయులకు పూర్తిగా స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించినందుకు గుర్తుగా గణతంత్ర్య దినోత్సవం యావత్తు దేశ ప్రజాలందరూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం త్యాగాలు చేసి అమరులైన దేశభక్తులను గుర్తు చేసుకొని ఘనంగా రిపబ్లిక్ డే ను జరుపుకుంటారని చరిత్ర గుర్తు చేశారు. అంతటి ఘన చరిత్ర కలిగిన గణతంత్ర దినోత్సవం సంధర్భంగా మహాత్మాగాంధీ స్పూర్తితో గెలుపోటములతో సంబంధం లేకుండా ఆయన ఆశయ సాధనకు,భారత దేశ సమగ్రతను,ప్రజాస్వామ్యాన్ని మరియు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడడం కోసం కృషి చేసిన మరియు ఇప్పటికీ ఆచరణలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో దేశంలో బలోపేతం చేసేందుకు...,కుటిల రాజకీయాల్లో ఆరితేరి మోసపూరిత నియంతృత్వ పాలనతో దేశాన్ని అధోగతికి గురి చేస్తున్న బీజేపీ నేతల దుర్మార్గమైన పోకడకు నిరసనగా దివంగత భారత ప్రధాన మంత్రులైన స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ మునిమనవడు,స్వర్గీయ ఇందిరాగాంధీ మనవడు మరియు స్వర్గీయ రాజీవ్ గాంధీ వారుసుడైన రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర దేశ వ్యాప్తంగా అన్నీ వర్గాల ప్రజల్ని కలుపుకుంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలులుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ సాగుతున్న భారత్ జోడో పాదయాత్రకు దేశం నలుమూలల నుండి రాజకీయాలకు అతీతంగా విశేష ప్రజాధారణ లభించడం సంతోషకారమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే టాప్ 10 అత్యంత ధనవంతులైన జమీందారు వంశస్థులైయుండి ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఉన్న కోట్ల మంది ప్రజల్లో విశేష అభిమానం సంపాదించుకుని గాంధీ వారసత్వంగా పిలువబడే రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టి దేశ ప్రజలందరినీ తనవైపు ఆకర్షించి అనేకులకు స్ఫూర్తిని నింపిన సంధర్భంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు రాహుల్ గాంధీ కి మద్దతుగా దేశ వ్యాప్తంగా ఉన్న అన్నీ రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ (చేయి చేయి కలుపుదాం ? శ్రీ రాహుల్ గాంధీని బలపరుద్దాం) నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కూడా భాగస్వామ్యంగా ఉంటూ ఖచ్చితంగా పాదయాత్రకు మద్దతుగా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. భారత దేశానికి అనేకమంది దేశభక్తులు చేసిన త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర్యం,దేశప్రజాలందరూ అనుసరించే భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ లభించిన అది కేవలం కాంగ్రెస్ పార్టీ ఘనత మాత్రమేనని మరే ఇతర ప్రాంతీయ,జాతీయ రాజకీయ పార్టీలకు ఎటువంటి ప్రమేయం లేదని తెలియజేశారు. అనంతరం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పోస్టర్లను విడుదల చేసి స్థానిక ఇందిరాభవన్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ కూడలి వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అట్టహాసంగా పాదయాత్రను ప్రారంభించారు. పై కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జీలు షేక్.ఫయాజ్,దుద్దుకూరు.రమేష్ నాయుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్, మైనారిటీ అధ్యక్షుడు షేక్.అల్లావుద్దీన్,మహిళా అధ్యక్షురాలు అన్నం.లతారెడ్డి,యస్.సి. సెల్ అధ్యక్షుడు కలిమేలి.పవన్ కుమార్,సోషల్ మీడియా ఇన్చార్జ్ షేక్.హుస్సేన్ బాషా,డీసీసీ ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి.రాజేష్ రెడ్డి,మావులూరు.సురేష్ బాబు,గూడూరు నగర అధ్యక్షుడు బ్రహ్మయ్య,బుచ్చి మండలాధ్యక్షుడు బిట్టా.కిషోర్ బాబు,మాజీ కోవూరు మండలాధ్యక్షుడు నత్రంభాక.మోహన్ రెడ్డి,షేక్.రిజ్వానా,చేను. సుజాత,విజయమ్మ,హాజీ హనీఫ్ బాషా,షేక్.ఫజులుద్దీన్,షేక్.జియావుల్లా,మమతా,లక్ష్మీ,చంద్రశేఖర్ రెడ్డి,సుబ్బారావు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.









**Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279**